


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం

స్వయం ఉపాధి శిక్షణ

ఉచిత రక్తదానము

ఉచిత న్యాయ సలహాలు

ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.,L.L.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 23-02-2023 సంపుటి : 04 సంచిక : 158 పేజీలు : 4 వెల : రూ 3-00


# 24న కొత్త గవర్నర్ బాధ్యతలు

విజయవాడ, ఫిబ్రవరి 22, ఏపీ నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఫిక్స్ అయింది. ఈ నెల 24న ఆయన రాష్ట్ర గవర్నర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు. గవర్నర్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు రాజ్ భవన్ వర్గాలు తెలిపాయి. జస్టిస్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా ఆయన దిల్లీ నుంచి బయలుదేరి అమరావతికి రానున్నారు. ఈ నెల 24న రాష్ట్ర మూడో గవర్నర్‌గా జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టనున్నారు. కర్ణాటకకు చెందిన అబ్దుల్ నజీర్ సుప్రీంకోర్టులో జడ్జిగా



పనిచేసి రిటైర్ అయ్యారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేయకుండానే సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన మూడో న్యాయమూర్తిగా జస్టిన్ నజీర్ గుర్తింపు పొందారు. ఈ ఏడాది జనవరిలోనే ఆయన పదవీ విరమణ చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ నజీర్ ట్రిపుల్ తలాక్, అయోధ్య-బాబ్రీ మసీదు వివాదం, నోట్ల రద్దు, గోప్యత హక్కు వంటి కేసుల్లో కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనంలో ఉన్నారు. 2017లో వివాదాస్పద ట్రిపుల్ తలాక్ కేసును విచారించిన ధర్మాసనంలో జస్టిస్ అబ్దుల్ నజీర్ ఏకైక మైనారిటీ న్యాయమూర్తిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమితులు అయ్యారు. గతంలో ఆయన సుప్రీంకోర్టు జడ్జిగా పని చేశారు. ఆయోధ్య తీర్పు ఇచ్చిన ఐదుగురు జడ్జిల ధర్మాసనంలో ఆయన కూడా ఒకరు. ఏపీతో పాటు మొత్తం 12 మంది కొత్త గవర్నర్ల నియామకం జరిగింది. వీరికి రాష్ట్రపతి ఇటీవల ఆమోదం తెలిపారు. ఏపీ గవర్నర్‌గా ఉన్న బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమించారు. మహారాష్ట్ర గవర్నర్‌గా రమేశ్ బైస్ నియమితులు అయ్యారు. ఇప్పటివరకు ఈయన ఝార్ఖండ్ గవర్నర్ ?గా ఉన్నారు. మహారాష్ట్రకు ప్రస్తుత గవర్నర్ గా ఉన్న భగత్ సింగ్ కోశ్యారీ చేసిన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఏపీకి కొత్త గవర్నర్ గా నియమితులు అయిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ 1958 జనవరి 5న కర్ణాటకలోని బెలువాయిలో పుట్టారు. మంగళూరులో న్యాయవిద్య అభ్యసించారు. 1983లో కర్ణాటక హైకోర్టులో అడ్వకేట్‌గా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. తర్వాత 2003లో కర్ణాటక హైకోర్టు అడిషనల్ జడ్జిగా నియమితులు అయ్యారు. 2017 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు జడ్జిగా ఆయనకు ప్రమోషన్ వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త గవర్నర్ రానున్న వేళ ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కు ప్రభుత్వం ఘనంగా వీడ్కోలు పలికింది. విజయవాడలోని బందరు రోడ్డులోగల ఎ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గవర్నర్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ.. సీఎం జగన్ తనపట్ల చూపిన గౌరవం, ఆప్యాయత మర్చిపోలేనని గవర్నర్ మాట్లాడారు. ఏపీ ప్రజలు అందరికీ సీఎం జగన్ సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు. గవర్నర్, సీఎం సంబంధాలు ఎంతో ముఖ్యమైనవని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తన రెండో ఇల్లు లాంటిదని అన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ ఆంధ్రప్రదేశ్ ప్రజలను మర్చిపోబోనని అన్నారు. తాను గవర్నర్ గా ఏపీకి వచ్చిన కొత్తలో ఇన్ని సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తారని జగన్ ను ప్రశ్నించానని, దేవుడి దయతో అన్నీ పూర్తవుతాయని సీఎం జగన్ చెప్పారన్నారు

# ఇకపై 'లా నేస్తం' పథకం ఏడాదికి రెండుసార్లు: సీఎం జగన్





అమరావతి: ఇకపై 'లా నేస్తం' పథకాన్ని ఏడాదికి రెండు సార్లు అందిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.అర్హులైన 2,011 మంది జూనియర్ న్యాయవాదుల కోసం రూ.1,00,55,000లను ఏపీ ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. సీఎం వైఎస్ జగన్ తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి ఆ మొత్తాన్ని జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లోకి జమ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత మూడేళ్లుగా 'లా నేస్తం' నిధులు విడుదల చేస్తున్నామన్నారు. లా డిగ్రీ తీసుకున్న తర్వాత తొలి మూడేళ్లు న్యాయవాదిగా స్థిరపడేందుకు 'లా నేస్తం' కచ్చితంగా ఉపయోగపడుతుందని సీఎం అన్నారు"గత మూడున్నరేళ్లలో 4,248 మంది లాయర్లకు 'లా నేస్తం' అందించాం. ఇప్పటి వరకు రూ.35.40 కోట్లు అందించాం. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 2,011 మంది అడ్వకేట్లకు 'లా నేస్తం' అందిస్తున్నాం. 2,011 మంది అడ్వకేట్లకు రూ.కోటి 55 వేలు జమ చేస్తున్నాం. ఇకపై 'లా నేస్తం' పథకాన్ని ఏడాదికి రెండుసార్లు అందిస్తాం అడ్వకేట్ల కోసం రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేశాం" అని సీఎం అన్నారు."న్యాయ వాదులుగా రిజిస్టర్ చేసుకున్న వారికి మొదటి మూడు సంవత్సరాలు చాలా ఇబ్బందులుంటాయని నాకు పాదయాత్రలో చెప్పారు. వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడగలిగే వృత్తిలో ఉన్నారు. ప్రభుత్వం తోడుగా నిలబడ్డం వల్ల డబ్బులేని పేదవాడికి సహాయం చేయగులుగుతారనే విశ్వాసం ఉంది. ఈ పథకంలో కొంత మార్పులు తీసుకు వచ్చాం. ఆరు నెలలకు ఒకసారి, సంవత్సరానికి 2 దఫాలుగా ఇచ్చేందుకు నిర్ణయించాం. వారి అవసరాలు తీర్చుకునేలా వారికి ఉపయోగపడుతుందని. రూ. 100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేశాం. దాదాపు రూ.25 కోట్ల మేర లాయర్లకు కోవిడ్ సమయంలో మంచి కూడా జరిగింది" అని సీఎం పేర్కొన్నారు."అత్యంత పారదర్శకంగా దీన్ని అమలు చేస్తున్నాం. ఆధీకృత వెబ్‌సైట్లలో దరఖాస్తు చేసుకోవచ్చు. సంతృప్త స్థాయిలో దీన్ని అమలు చేస్తున్నాం. ఒక్కరు కూడా మిస్ కాకూడదనే ఉద్దేశంతో అమలు చేస్తున్నాం. మంచి జరగాలనే తపన, తాపత్రయంతో పాదయాత్రలో మాట ఇచ్చాం. దాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు అడుగులు వేస్తున్నాం. ఈ పథకం ద్వారా మంచిని పొందుతున్న లాయర్లు, పేదవాడిపట్ల అదే అంకిత భావాన్ని చూపాలని కోరుతున్నాను. మీ వృత్తుల్లో మరింత రాణించాలని మనసారా కోరుకుంటున్నాను"అని సీఎం జగన్ అన్నారు.

# కోటి ఖర్చుకు రూ.కోటితో ప్రచారమా

## ఎన్నికల కోడ్ అమలు విషయంలో జగన్ రెడ్డికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయా

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు ముత్తుకూరులో మీడియాతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. సీఎం జగన్ రెడ్డికి పబ్లిసిటీ పిచ్చి పెరిగిపోయింది. చారాణా కోడికి బారాణా మసాలా వేసినట్లు ప్రజల సొత్తును విచ్చలవిడిగా ఖర్చు పెట్టేస్తున్నారని అన్నారు.వైఎస్సార్ లా నేస్తం పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 2011 మంది న్యాయవాదులకు రూ.కోటి అకౌంట్లలో వేశారు. బటన్ నొక్కింది కోటి రూపాయలకు అయితే పత్రికల్లో ప్రకటనల కోసం రూ. కోటి ఖర్చుబెట్టాడు. ప్రజలు కట్టిన పన్నులతో పాటు కేంద్ర ప్రభుత్వం నిధులతో ఏ కార్యక్రమం చేపట్టినా జగనన్న పేర్లతో నింపేశారని అన్నారు.చివరకు ప్రజల సొంత ఆస్తులపైన కూడా జగనన్న, వైఎస్సార్ ముద్రలు వేస్తున్నారు. .రాష్ట్ర ప్రజలకు ఇదేం ఖర్మ. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరుతో ఓ వైపు మహానుభావుల విగ్రహాలకు ముసుగులు వేశారు..ఇక్కడేమే పత్రికలకు సీఎం ఫొటో పెట్టుకుని కోట్లు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇస్తున్నారు. ఇది ఎన్నికల నియామవళి ఉల్లంఘన కాదా...జగన్ రెడ్డికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయా. ఎన్నికల సంఘం అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రకటనలు, బటన్ నొక్కుడుపై చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయడం ద్వారా రాష్ట్రానికి ఓ సందేశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా .విద్యావంతులు రాష్ట్ర భవిష్యత్తుతో పాటు ఐదు కోట్ల ఆంధ్రుల భవిత గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఎమ్మెల్సీలుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా అరాచక వైసీపీ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాలని కోరుతున్నానని అన్నారు.



# పగటి వేషగాడిలా చంద్రబాబు మళ్లీ వస్తున్నాడు..

## జగన్ మాటల మనిషి కాదు: సజ్జల



గుంటూరు: ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. పగటి వేషగాడిలా మళ్లీ వస్తున్నాడని, అంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి.బుధవారం మధ్యాహ్నం ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. బీసీలకు నమ్మకద్రోహం చేయటానికి చంద్రబాబు మళ్లీ సిద్ధమయ్యారని, అమలు చేయని హామీలు ఇస్తూ మళ్లీ జనంలోకి వస్తున్నారంటూ పేర్కొన్నారు సజ్జల.చంద్రబాబు, డ్వాక్రా మహిళల నుండి ఎవర్నీ వదలకుండా మోసం చేశారు. రైతు రుణమాఫీ అని చెప్పి, నిలువునా మోసం చేశారు. ప్రజలను ఆశ పెట్టి, వారితో అప్పులు చేయించి మోసం చేశారు. కానీ, సీఎం జగన్ అలా కాదు. ఆయన మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించారు. తన పదవిని బాధ్యతగా తీసుకుని.. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారు. ఎన్నికల రాబోతున్నాయని చంద్రబాబు పగటి వేషగాడిలాగా మళ్లీ వస్తున్నారు. బీసీలకు నమ్మకద్రోహం చేయటానికి సిద్ధమయ్యారు. తనకున్న మీడియాబలంతో అబద్ధాలను నిజాలుగా ప్రచారం చేస్తున్నారు. నాయీబ్రాహ్మణుల తోకలు కోస్తానన్న మాటలన్నీ మనం మర్చిపోయారని అనుకుంటున్నారని, మనమంతా జాగ్రత్తగా ఉండాలని ఆయన పిలుపు ఇచ్చారు.బీసీలంటే బ్యాక్ బోన్ క్యాస్ట్ అని నిరూపించిన వ్యక్తం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. బీసీలకు జగన్ ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక చూసినా అర్థం అవుతుంది. అనేక రకాల పదవుల్లో బీసీలు పదివేలకు పైనే ఉన్నారు. వార్డు సభ్యుల నుండి ఎంపీల వరకు బీసీలకు అధిక ప్రాధాన్యత దక్కింది. జగన్ అంటే అందరిలాగా మాటలు చెప్పి వెళ్లిపోయే వ్యక్తి కాదు. ఆయన సంస్కరణలు అట్టడుగు వర్గాలకు సైతం అందాయి. పిల్లలకు కార్పొరేట్ చదువులు చదివేలా చర్యలు చేపట్టారాయన. ఏ నెలలో ఏ పథకం ఇవ్వబోతున్నారో కూడా జనానికి తెలుసంటే.. పాలన ఎంత పారదర్శకంగా జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు అని సజ్జల పేర్కొన్నారు.

# యుద్ధాన్ని ముగించేలా సాయం చేయండి: భారత్‌ను కోరిన ఫ్రాన్స్

ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన యుద్ధానికి దాదాపు ఏడాది పూర్తికావస్తున్న నేపథ్యంలో ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానానికి ముందు కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి.యుద్ధాన్ని ముగించేలా సాయం చేయాలని ఫ్రాన్స్ దౌత్యవేత్తలు భారత్‌ను కోరారు. ఆ దేశ దౌత్య వర్గాల కథనం మేరకు "భారత్, రష్యా ప్రభుత్వాల మధ్య కీలక సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంబంధాలను వాడుకొని శాంతిని నెలకొల్పేలా సాయం చేయాలని భారత్‌ను కోరాం. కానీ, అది సుదీర్ఘ ప్రక్రియ" అని ఆ వర్గాలు వెల్లడించాయి. భారత్-ఫ్రాన్స్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. దీంతో ఈ రెండు దేశాలు అన్నిరకాల అంశాలపై చర్చించుకొంటాయని ఫ్రాన్స్‌అధికారులు పేర్కొన్నారు.ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండిస్తూ త్వరలో ఐరాసలో తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. దీనికి భారత్ గైర్హాజరయ్యే అవకాశాలపై ఫ్రాన్స్ అధికారులను ప్రశ్నించగా.. ఆచితూచి స్పందించారు. భారత్‌ఎప్పుడూ ఏదో ఒక పక్షాన చేరాలని అనుకోదని అభిప్రాయపడ్డారు. "సమతౌల్యంపైనే ఎప్పుడు ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. మేము భారత రాజకీయ నాయకత్వంతో చర్చలు జరుపుతున్నాం. ఆ దేశ విధానం ఏమిటనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అది ఒక వేళా తీర్మానం ఓటింగ్‌కు గైర్హాజరైనా.. ఉక్రెయిన్ సమస్యపై పనిచేస్తుంది. మేం ఇప్పటికే వాస్తవిక ధోరణలో చర్చలు జరుపుతున్నాం. ఇందులో దాచేందుకు ఏమీ లేదు. ఆ తర్వాత నిర్ణయం వారి ఇష్టం" అని ఫ్రాన్స్ దౌత్యవర్గాలు వెల్లడించాయి.ఐరాసలో ఇప్పటి వరకు రష్యా చేపట్టిన యుద్ధాన్ని ఖండిస్తూ దాదాపు డజను సార్లు వివిధ తీర్మానాలు వచ్చాయి. భారత్ వీటికి దూరంగా ఉంటూ వచ్చింది. తాజాగా ఈ వారంలో రానున్న తీర్మానం విషయంలో భారత్ వైఖరిలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చని పశ్చిమ దేశాలు భావిస్తున్నాయి.

# సీఎం జగన్‌కు కలిసిన పలు వర్సిటీల కొత్త వీసీలు..







తాడేపల్లి: ఏపీలో పలు యూనివర్సిటీలకు కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు.కాగా, వీసీలుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం.. వీరంతా సీఎం జగన్‌ను కలిశారు. ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన వారిలో కడప డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వీసీగా నియమితులైన బానోత్ ఆంజనేయ ప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూ) గురజాడ, విజయనగరం వీసీ కే. వెంకట సుబ్బయ్య, ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఒంగోలు వీసీ మారెడ్డి అంజిరెడ్డి ఉన్నారు. ఇక, ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. కే. హేమచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో గవర్నర్‌కు సీఎం జగన్ ఆత్మీయ వీడ్కోలు



విజయవాడ: గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో బుధవారం ఉదయం.. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆత్మీయ వీడ్కోలు పలికారు.పోలీసుల గౌరవ వందనం గవర్నర్ స్వీకరించారు. ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా బదిలీ అయిన బిశ్వభూషణ్.. మూడున్నరేళ్ల పాటు ఏపీ గవర్నర్‌గా కొనసాగారు.వీడ్కోలు కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్, శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, గవర్నర్ ముఖ్యకార్యదర్శి అనీల్ కుమార్ సింఘాల్, ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా,ఎస్పీ జాషువా, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



# సంపాదకీయం

గురువారం 23-02-2023

## రాహుల్ ఓపెన్ ఆఫర్...

బలమైన ప్రత్యర్ధిని ఓడించాలంటే ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష పార్టీలకు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రత్యామ్నాయం చూపితే 2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించగలమని రాహుల్ గాంధీ నమ్మకం వ్యక్తం చేశారు. బీజేపీని విడివిడిగా కాకుండా నేరుగా తలపడితే మనం విజయం సాధించగలమని రాహుల్ గాంధీ విపక్షాలకు సూచించారు. 2024లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొంది ఇంతకంటే మెరుగైనపాలన అందించాలని అత్యధిక దేశ ప్రజలు కోరుకుంటున్నారు. జాతీయస్థాయిలో ప్రధాన ప్రతిపక్షం గణనీయంగా బలహీనపడిరది. వామపక్షాల పరిస్థితీఇదే. మోదీపాలన కార్పొరేట్ల పాలనగా మారింది. కార్పొరేట్ దిగ్గజం అదానీ గ్రూపు కుంభకోణం వెలుగుచూసిన నేపథ్యంలో మోదీ ప్రభుత్వం బాగా అప్రతిష్టపాలైంది. మోదీకి అత్యంత సన్నిహితుడి కుంభకోణం మూలంగా ఆయనకు అప్పులిచ్చిన ప్రభుత్వరంగ బ్యాంకులు, ఎల్‌ఐసీ, ఇతర ఆర్థికసంస్థలు వేలాదికోట్ల రూపాయలు నష్టపోయాయి. స్టాక్‌మార్కెట్‌లో అదానీ గ్రూపు షేర్లు కొనుగోలుచేసిన వారంతా లక్షల కోట్లు నష్టపోయారు. అయినప్పటికీ మోదీ మౌనం వహిస్తుండగా ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నాయకులు అదానీకి అండగా నిలవడం దారుణం. పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు నిర్వహించి దోషిని నిర్ధారించి శిక్షించవలసిన మోదీ ప్రభుత్వం తిరస్కరించింది. అంతర్జాతీయంగా మోదీ ప్రభుత్వంపై తీవ్ర సందేహాలు వ్యక్తమయ్యాయి. అదానీ కుంభకోణం మూలంగా దేశంలో పెట్టుబడులు పెట్టేవారు వెనుకాడుతున్నారన్న వార్తలు వెలువడ్డాయి.తాజాగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కాంగ్రెస్ ప్రతిపక్షాన్ని ఐక్యంచేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. అతి పెద్ద ప్రతిపక్షమైన కాంగ్రెస్ లేకుండా ఇతర ప్రతిపక్షాలు కొన్ని సంఘటనల్లో కలిసివచ్చే అయా పార్టీలు ఎక్కువగా ఉన్నప్పటికీ, కొన్ని బలమైన పార్టీలు దూరంగా ఉంటున్నాయి. ముఖ్యంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి తృణమూల్ కాంగ్రెస్ అధినేత మమతాబెనర్జీ మొదట హడావుడి చేసినప్పటికీ ఇప్పుడు మౌనంగా ఉంటున్నారు. అయినప్పటికీ ఆమె మోదీ పాలనను వ్యతిరేకిస్తున్నారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలక టీఆర్‌ఎస్ పార్టీని జాతీయపార్టీగా మార్చి బీజేపీ పాలనను తీవ్రంగా దుయ్యబడుతున్నారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు దూరమే. మమతాబెనర్జీ కూడా రాష్ట్రంలో కాంగ్రెస్‌తో కయ్యానికి రెఢీగా ఉంటారు. ఈ స్థితిలో ప్రతిపక్షాల ఐక్యత ఎలాసాధ్యమని సందేహాలు వ్యక్తంచేసే వారున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్, అరుణాచల ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మరో రెండు నెలల్లో కర్ణాటక అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేందుకు అవకాశాలున్నందున కాంగ్రెస్ తక్షణం ప్రతిపక్షాల ఐక్యతకు ఈనెల 24న జరగనున్న ప్లీనరీ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకోవడం అవసరం. ఈ సమావేశం ప్రతిపక్షాల ఐక్యతపైన చర్చిస్తుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ చెప్పారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ తాజాగా చేసిన జోడోయాత్ర కాంగ్రెస్ శ్రేణులల్లో విశ్వాసం నింపిందని అనేక విశ్లేషణలు వచ్చాయి. రాహుల్ సైతం పరిపక్వత సంతరించుకున్నారని ఆయన ప్రసంగాలు, పత్రికాగోష్ఠులలో ఇస్తున్న సమాధానాలు తెలియ జేస్తున్నాయి. అయితే ఎన్నికల్లో ఈ సానుకూలతను ఓట్లుగా మార్చు కోనేశక్తి, స్థోమతలను కాంగ్రెస్ పెంచుకోవాలి. ఆర్‌ఎస్‌ఎస్ యంత్రాంగం లేకుండా ఓట్లు రావడం అంత తేలికకాదు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీల ఎన్నికలు, ప్రచారయంత్రాంగం చాలా బలమైంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఏడాది కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు జరిగేనాటికి ప్రతిపక్షాలు ఐక్యంగా పనిచేయగలిగితే దేశప్రజల్లో విశ్వాసం నెలకొంటుంది. కాంగ్రెస్‌తోపాటు నితీష్, శరద్‌పవార్ తదితరులు ఈ దిశగా తక్షణం పూనుకోవాలి. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పరిరక్షణకోసం, స్వాతంత్య్ర లక్ష్యాల సాధనకోసం ప్రతిపక్షాలు సొంత ప్రయోజనాలకంటే ఐక్యతకు ప్రాధాన్యతనివ్వాలి. హిందువులు, ముస్లింల మధ్య పోలరైజేషన్ ఫలితాలను మారుస్తోందన్న అభిప్రాయం ప్రభావం చూపుతున్నప్పటికీ.. పేదరికం, నిరక్షరాస్యత, ధరల పెరుగుదల, ప్రభుత్వ ఆదేశాలతో చిన్న బాధలు వంటి వాస్తవ సమస్యలు కీలకమన్నారు. అయితే వీటి నుంచి ప్రజలను మళ్లించే సాధనంగా మీడియా వ్యవహరిస్తోందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.న్యాయవ్యవస్థ పూర్తిగా స్వతంత్రంగా లేకుండా పోయిందని అన్నారు. ?ఈగో పత్రికా స్వేచ్ఛ లేదని మాజీ కాంగ్రెస్ చీఫ్ అన్నారు. "ఫాసిజం ఇప్పటికే ఉంది.. ఇప్పుడు పార్లమెంటు పనిచేయడం లేదు. రెండేళ్లుగా తాను మాట్లాడలేకపోతున్నాను.. తాను పార్లమెంట్‌లో మాట్లాడటం ప్రారంభించిన వెంటనే నా మైక్రోఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేస్తారు" అని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత్-చైనా సంబంధాలను కూడా ఆయన ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. పాశ్చాత్య దేశాలు చైనాతో పారిశ్రామిక స్థాయిలో పోటీ పడగలవని, ముఖ్యంగా ముడిసరుకు ఉత్పత్తిలో భారత్ పోటీ పడగలవని రాహుల్ అన్నారు. రాహుల్ గాంధీ తన 'భారత్ జోడో' యాత్రను ఓ తపస్సుగా అభివర్ణించారు. ప్రతిపక్ష పార్టీలన్నీ బీజేపీని తామే ఎదుర్కోగలమని వివరికి వారు పోటీ పడుతున్నారు. కానీ రాహుల్ గాంధీ మాత్రం కలిసి పోటీ చేద్దామని పిలుపునిచ్చారు. మరి విపక్షాలు స్పందిస్తాయో లేదో వేచి చూడాల్సి ఉంది.

# ఆనంతో కాంగ్రెస్ నేతల భేటీ .

నెల్లూరు, ఫిబ్రవరి 22, నెల్లూరు జిల్లాలో వైసీపీ నుంచి ఇద్దరు రెబల్ ఎమ్మెల్యేలు దాదాపుగా బయటకు వచ్చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన ప్రయాణం టీడీపీతోనేనంటూ హింట్లిస్తున్నారు. ఆయన్ను టీడీపీ చేర్చుకుంటుందా, ఎక్కడి నుంచి పోటీ చేయిస్తుంది, ఎప్పుడు కండువా వేస్తుంది, ఆయన చేరికను స్థానిక టీడీపీ నాయకులు సమర్థిస్తారా, వ్యతిరేకిస్తారా అనేది తర్వాత విషయం. చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన ధీమాతోనే సొంత పార్టీపై ఫోన్ ట్యాపింగ్ నిందలు వేసి, కోటంరెడ్డి బయటకు వచ్చారనేది బహిరంగ రహస్యం. మరి రెండో ఎమ్మెల్యే ఆనం రూటు ఎటు..? ఆయన ఏం చేయాలనుకుంటున్నారు..? ఏ పార్టీలోకి వెళ్లాలనుకుంటున్నారు..? ఎవరితో సంప్రదింపులు జరిపారు..? ఇవన్నీ ప్రస్తుతానికి రహస్యమే.ఆనం కూడా టీడీపీలోకే వెళ్తారనే ప్రచారం ఉన్నా కూడా ఆయన దానిని సమర్థించడంలేదు, వ్యతిరేకించడంలేదు. అదే సమయంలో ఆయన జనసేన వైపు చూస్తున్నారనే ప్రచారం కూడా బలంగా వినపడుతోంది. వీటన్నిటికీ మించి ఇప్పుడు ఆనం తన ఇంటిలో కాంగ్రెస్ నేతలకు టీకి ఆహ్వానించారు. ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ సెక్రటరీ మయప్పన్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ సహా మరికొందరు నేతలు ఆనంను ఆయన ఇంటిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చాలాసేపు వారి మధ్య చర్చలు జరిగాయి. కాంగ్రెస్ నేతలను ఇంటికి పిలిచి ఆతిథ్యం ఇవ్వడంలో ఆనం అంతరంగం ఏంటి.. ? ఇంతకీ ఆనం రూటు ఎటు..? టీడీపీపై ఒత్తిడి పెంచేందుకే ఆయన ఇలా అన్ని పార్టీల నేతలతో సమావేశం అవుతున్నారా అనే అనుమానాలు బలపడుతున్నాయి.ఆనం రామనారాయణ రెడ్డి 2019లో అయిష్టంగానే వెంకటగిరి నుంచి పోటీ చేసారు. అదే సమయంలో ఆయన ఆత్మకూరు సీటు కావాలన్నారు కానీ, అక్కడ గౌతమ్ రెడ్డిని కాదని జగన్ టికెట్ ఇవ్వలేదు. పోనీ నెల్లూరు సిటీ లేదా రూరల్ అడిగినా అదీ కుదరలేదు. దీంతో వెంకటగిరి వెళ్లి వైసీపీ టికెట్‌పై గెలిచారు ఆనం, మరోసారి అక్కడి నుంచి ఆయనకు పోటీ చేసే ఆసక్తి లేదు. అందులోనూ ఆయన కుమార్తె ఆత్మకూరు నుంచి టీడీపీ తరపున పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ఈ దశలో ఆయన నెల్లూరు రూరల్ కి రావాలనుకున్నారు. కానీ అనూహ్యంగా కోటంరెడ్డి కూడా వైసీపీ నుంచి బయటకు వచ్చి నెల్లూరు రూరల్ లో టీడీపీ టికెట్ పై పోటీ చేస్తానని చెప్పడంతో ఆనం సందిగ్ధంలో పడ్డారు. ఇప్పుడు ఆయనకు పార్టీతో పాటు తాను పోటీచేయబోయే సీటు విషయంలో కూడా క్లారిటీ రావాల్సి ఉంది.ఈ దఫా ఆనం కుటుంబానికి రెండు సీట్లు కావాలంటున్నారు రామనారాయణ రెడ్డి. ఆ దిశగా టీడీపీపై ఒత్తిడి పెంచే ఆలోచనలో ఉన్నారు. టీడీపీలో ఆనంకి రెండు సీట్లు ఇస్తారు కానీ, ఆయన అడిగిన రూరల్ సీటు ఇవ్వడం కాస్త ఇబ్బందిగా మారే అవకాశముంది. రూరల్ లో కోటంరెడ్డి ఉన్నారు, ఆయన పార్టీలో చేరితే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఆయనకే ఎక్కువ అవకాశాలుంటాయి. ఈ దశలో ఆనంకు సీటు సర్దుబాటు టీడీపీకి తలనొప్పిగా మారే అవకాశముంది. దీంతో ఆయన పార్టీ విషయంలో తర్జన భర్జన పడుతున్నారు. మరికొన్ని రోజుల్లో దీనిపై క్లారిటీ వస్తుంది. ఈ లోగా ఆయన కాంగ్రెస్ నాయకులను కలవడం మాత్రం కొత్త ఊహాగానాలకు తావిస్తోంది.

# సుబ్బారెడ్డి వర్సెస్ అఖిలప్రియ



కర్నూలు, ఫిబ్రవరి 22, ఆళ్లగడ్డ. హాట్ హాట్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్. ఎప్పుడూ ప్రత్యర్థుల మధ్య ఆళ్లగడ్డ పొలిటికల్ సీన్ రసవత్తరంగా ఉంటుంది. అలాంటిది ప్రస్తుతం టీడీపీలోనే రాజకీయ సెగలు కనిపిస్తున్నాయి. నువ్వా నేనా అనేట్లు రెండు వర్గాలు కత్తులు దూసుకోవడం కేడర్‌ను ఆశ్చర్యపరుస్తోంది. ప్రస్తుతం ఈ పంచాయితీ పసుపు పార్టీలో శ్రుతిమించే అవకాశం ఉండటంతో రానున్న రోజుల్లో ఏం జరుగుతుందా అనేది ఉత్కంఠ రేకెత్తిస్తోంది. గత ఎన్నికల్లో పోటీ చేసి.. ఓడిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ టీడీపీ ఇంఛార్జ్‌గా ఉన్నారు. అయితే ఇదే సీటుపై భూమా కుటుంబ సన్నిహితుడు, మాజీ ఖీఎఅ ఛైర్మన్ ౦౹ సుబ్బారెడ్డి కూడా కర్చీఫ్ వేయడం పొలిటికల్ హీట్ పెంచాయి. ఆళ్లగడ్డలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సుబ్బారెడ్డి.. టీడీపీ అధిష్ఠానం ఆదేశిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. సుబ్బారెడ్డి ఉన్నట్టుండి ఇలా ఎందుకు మాట్లాడారనేది రాజకీయ వర్గాల్లో చర్చగా మారింది. టీడీపీ హైకమాండ్ నుంచి ఆయనకు ఏవైనా సంకేతాలు ఉన్నాయా? లేక భూమా అఖిలప్రియను ఇరుకున పెట్టేందుకు అలా మాట్లాడారా అని ఆరా తీస్తున్నారట.టీడీపీ అధిష్ఠానంతో ౦౹ సుబ్బారెడ్డి మాట్లాడినట్టు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల్లో పోటీకి ఛాన్స్ ఇస్తే.. భారీ మెజారిటీతో గెలుస్తానని.. ఆళ్లగడ్డ రాజకీయాలలో తనకు 35 ఏళ్ల అనుభవం ఉందని.. ప్రతిగ్రామంలో నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పారట. దీంతో ఆళ్లగడ్డ టీడీపీలో ఏం జరుగుతోంది అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి భూమా, ఏవీ కుటుంబాలకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. భూమా నాగిరెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి ఒక మాటపై నడిచేవారు. నాగిరెడ్డి మరణం తర్వాత.. దూరం వచ్చేంది. ప్రస్తుతం అఖిలప్రియ, ఏవీ సుబ్బారెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. సుబ్బారెడ్డి హత్యకు అఖిల ఆమె భర్త భార్గవ్ రాముడు కుట్ర పన్నారనే కేసు అప్పట్లో సంచలనంగా మారింది. పైగా ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీలపై వివాదాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. అందుకే ఆళ్లగడ్డ టీడీపీలో తన ఆధిపత్యాన్ని నిరూపించుకునేందుకు టికెట్‌పై సుబ్బారెడ్డి ఫోకస్ పెట్టారనే టాక్ నడుస్తోంది. ఆళ్లగడ్డలో అఖిలకు అనుకూల పరిస్థితులు లేవని టీడీపీ పెద్దలతో సుబ్బారెడ్డి చెప్పారట. ఆళ్లగడ్డలో తాను, నంద్యాలలో తన కుమార్తె జస్వంతి పోటీ చేస్తారని ఆయన వెల్లడించారట. సుబ్బారెడ్డి, అఖిల మధ్య ఈ పొలిటికల్ పంచాయితీ ఎటు మలుపు తిరుగుతుందో ఏమో.. ఆళ్లగడ్డలో మరో చర్చ జరుగుతోంది. ఆళ్లగడ్డ బీజేపీ ఇంఛార్జ్, అఖిల పెదనాన్న కుమారుడు భూమా కిశోర్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో టీడీపీ టికెట్‌పై పోటీ చేస్తారనే ప్రచారం కూడా ఉంది. మొత్తానికి ఆళ్లగడ్డలో అఖిల టికెట్‌కు ఓవైపు ఏవీ సుబ్బారెడ్డి మరోవైపు భూమా కిశోర్‌రెడ్డి ఎర్త్ పెడుతున్నారా అనే చర్చ సాగుతోంది. మరి.. ఈ ఎపిసోడ్ రానున్న రోజుల్లో ఎలాంటి టర్న్ తీసుకుంటుందో చూడాలి.

# వైజాగ్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కు భారీ ఏర్పాట్లు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 22, (న్యూస్ పల్స్) రాష్ట్రంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, పెద్ద ఎత్తున పారిశ్రామిక పెట్టుబడులను రాబట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు పలువురు పారిశ్రామిక దిగ్గజాలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో రాష్ట్రానికి రాబోతున్నారని ఆయన అన్నారు. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు రాష్ట్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలు, రాష్ట్రాల నుంచి పెట్టుబడిదారులను, పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించేందుకు పలు ప్రాంతాలలో రోడ్ షోలు నిర్వహించామని తెలిపారు. సుమారు 40 నుంచి 45 దేశాలకు చెందిన ప్రతినిధులను విశాఖ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ కు ఆహ్వానించామని మంత్రి తెలియజేశారు. రాష్ట్రంలోని వనరులను, మానవ వనరుల గురించి పారిశ్రామిక దిగ్గజాలకు వివరించామని, మన రాష్ట్రంలో అమలు చేస్తున్న అత్యంత సరళమైన పారిశ్రామిక విధానాన్ని గురించి కూడా చెప్పామని అన్నారు. కోవిడ్ కారణంగా గత రెండు సంవత్సరాలుగా ఇటువంటి సదస్సులు నిర్వహించలేకపోయామని, అయితే ఈ సదస్సు రాష్ట్ర ముఖచిత్రాన్ని మారుస్తుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ సదస్సుకు 14 రంగాలకు సంబంధించిన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని వీటిలో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్, ఎగ్రి అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, పెట్రోలియం మరియు పెట్రో కెమికల్స్, హెల్త్ కేర్ అండ్ మెడికల్ ఎక్విప్మెంట్స్, ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ ఇంట్రెస్ట్రక్చర్, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్, ఎమ్మెస్.ఎం.ఇ, స్టార్టప్స్ అండ్ ఇన్నోవేషన్, టెక్స్టైల్స్ అండ్ అపరల్స్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ, ఫార్మాస్యూటికల్ అండ్ లైఫ్ సైన్సెస్ మరియు హయ్యర్ ఎడ్యుకేషన్ రంగాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆయా శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను కూడా సదస్సు ఆహ్వానించామని మంత్రి అమర్నాథ్ చెప్పారు.గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరు కాబోతున్నారని అని చెప్పారు. ఈ సమ్మిట్ లో సుమారు 20 దేశాలు ఆంధ్రప్రదేశ్ తో వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. విశాఖ నగరంతోపాటు తిరుపతి, అనంతపురంలో ఐటి పరిశ్రమలను పెద్ద ఎత్తున నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే భోగాపురంలో 100 ఎకరాల్లో ఐటీ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని, రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 15 వేల కోట్ల రూపాయలతో పోర్టులను అభివృద్ధి చేస్తున్నామని, ఇందులో భాగంగా ఈ ఏడాది డిసెంబర్ చివరనాటికి రామాయపట్నం పోర్టుకు మొదటి వెసెల్ రానున్నదని అమర్నాథ్ తెలియజేశారు. కాగా 2021-22 ఆర్థిక సంవత్సరంలో 1,50,000 కోట్ల రూపాయల ఎగుమతులు చేసి దేశంలో రాష్ట్రం నాలుగో స్థానంలో నిలిచిందని ఆయన తెలియజేశారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే పారిశ్రామికవేత్తలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని భూమి, నీరు, విద్యుత్తు సక్రమంగా అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని అమర్నాథ్ చెప్పారు. ఈ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడమే కాకుండా, లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని మంత్రి చెప్పారు. ఈ సమ్మిట్ లో పాల్గొనేందుకు ఇప్పటికే 4,800 మంది రిజిస్టర్ చేసుకున్నారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.

# పి.డి.ఎఫ్ ఎం.ఎల్.సి.అభ్యర్థి పోతులనాగరాజు నామినేషన్ దాఖలు

అనంతపురం కార్మికులు సమస్యలపై జరుగుతున్న పోరాటాలకు మద్దతిస్తూ పాల్గొంటున్న పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ అభ్యర్థి పోతుల నాగరాజు కి బుధవారం జరిగిన ఎమ్మెల్సీ నామినేషన్ల కడపజిల్లా జిల్లా కమలాపురం మండలం నుండి భారీగా సిఐటియు నాయకులు తరలివచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి, కామనురు శ్రీనువాసులురెడ్డి, బి మనోహర్ మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయకుండా, సకాలంలో వేతనాలు ఇవ్వకుండా పంచాయతీ కార్మికులు ,స్వచ్ఛభారత్ కార్మికులు , అంగనవాడి, ఆశా వర్కర్లు సమస్యలపై స్పందించకుండ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. జీవో నెంబర్ ఒకటి తెచ్చి భావ ప్రకటన స్వేచ్ఛకు విఘాతం

కలిగించేటువంటి విధంగా అనుమతి లేకుండా మీటింగ్లో నిర్వహించదు అనేటువంటి పద్ధతుల్లో ప్రజా ఉద్యమాలను అన్ని వేసేటువంటి ఈ విధానాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. నిరంతరం ఉద్యోగులు కార్మిక సమస్యల పట్ల అవగాహన కలిగి సంవత్సరాల నుండి ప్రజా ఉ ద్యమాల్లో మమేకమై ఉన్న పోతుల నాగరాజు గారిని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకునేటువంటి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి.లక్మిదేవి జిల్లా నాయకులు అనివేష్, బి.దస్తగిరి రెడ్డి ,పాపిరెడ్డి, జి .రాజమని,కుష్మావతి ,సుబ్బలక్ష్మి,ఉమాదేవి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు

# జగన్ వ్యూహాత్మక అడుగులు...



విజయవాడ, ఫిబ్రవరి 22, రాష్ట్రంలో ప్రధాన పార్టీల వ్యూహాలు సామాన్యుడు ఊహించలేనంత లోతుగా ఉంటున్నాయి. ఏ పార్టీ చర్యల వెనుక అసలు ఉద్దేశమేంటో సగటు ప్రజల ఊహకు కూడా అందడం లేదు. ఇటీవల వరుసగా చంద్రబాబు, నారా లోకేష్?యాత్రలకు పోలీసుల ఆటంకాలు మరింతగా పెరిగాయి. దీనివల్ల అధికార వైసీపీకి నష్టమని తెలిసినా ఎందుకిలా చేస్తున్నారంటే.. దీని వెనుక చాలా భారీ స్కెచ్?ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీ, టీడీపీ మధ్యలోకి బీజేపీ?జనసేన వస్తే ఏకు మేకవుతారని అధికార పార్టీ?అంచనా. పొరుగునున్న కేసీఆర్?అనుభవాలను గమనించే ఈ ఎత్తుగడ అమలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.రాష్ట్రంలో బీజేపీ ఎప్పటినుంచో దాగుడు మూతల రాజకీయం చేస్తోంది. జనసేనను సంకన పెట్టుకొని వైసీపీ, టీడీపీలతో గేమ్?ఆడుతోంది. టీడీపీ బలహీనపడితే ఆ స్థానాన్ని బీజేపీ?జనసేన ఆక్రమించాలనేది వారి ఎత్తుగడ. అందుకే జగన్? ద్వారా టీడీపీ ఆయుపట్టు మీద దెబ్బ కొట్టేందుకు ఉసిగొల్పారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడమనే దాన్ని బూచిగా చూపారు. టీడీపీ మీద నుంచి వైసీపీ ఫోకస్?జనసేన మీదకు మళ్లించేట్లు పావులు కదిపారు. అందులో భాగంగానే వైసీపీ సర్కారుకు తెర వెనుక సాయం చేస్తున్నట్లు నటించారు.ఓవైపు విభజన హామీలు ఒక్కటీ నెరవేర్చకుండా వైసీపీని జనంలో పలుచన చేశారు. మరోవైపు విపరీతమైన షరతులతో అప్పులకు మాత్రమే అనుమతులిస్తూ అపర దానకర్ణుడు ఫోజు పెడుతున్నారు. ఇంకోవైపు రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ప్రజల నడ్డి విరిచే భారాలు విధిస్తూ వచ్చారు. ఇవన్నీ పట్టించుకోని జగన్?సంక్షేమ పథకాలతో జనంలో తన బలం పెంచుకోవడంపైనే దృష్టి పెట్టారు. తీరా కళ్లు తెరిచే సరికి పుట్టి మునుగుతుందని అర్థమైనట్లుంది. అందుకే వ్యూహం మార్చుకున్నట్లు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.పొరుగునున్న తెలంగాణలో కేసీఆర్?ప్రత్యర్థి కాంగ్రెస్‌ను వెనక్కి కొట్టడానికి బీజేపీ మీద ఫోకస్?పెట్టారు. నేడు అది ఏకు మేకయింది. చివరకు కేసీఆర్?కుర్చీని కబళించే స్థాయికి ఎదిగింది. ఇక్కడ టీడీపీని వెనక్కి నెట్టి జనసేన?బీజేపీని లేపడం వల్ల తెలంగాణ పరిస్థితే ఇక్కడా పునరావృతమవుతుందని సీఎం జగన్?అంచనా. అందుకే కొద్ది రోజుల నుంచి జనసేనను పక్కన పెట్టి టీడీపీ మీదనే దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే నారా లోకేష్?పాదయాత్రకు పోలీసులతో ఆటంకాలు సృష్టించి జనంలో చర్చనీయాంశం చేశారు. అనపర్తిలో చంద్రబాబు రోడ్డుషో, సభలకు ఆటంకాలు సృష్టించి కేసులు పెట్టారు. ఇవన్నీ టీడీపీకి కొంత మైలేజ్?పెంచడానికేనని స్పష్టమవుతోంది.టీడీపీకి కొంత మైలేజ్?వచ్చేట్లు చేసినా గెలుపు తమదేనన్న ధీమాతో జగన్?ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. టీడీపీ ప్రస్తుతం ఉన్న 21 మంది ఎమ్మెల్యేలకు ఎంత పెరిగినా 60 సీట్లకు మించదని వైసీపీ అంచనా. జనసేనతో కలిసినా మరో ఐదు నుంచి పది సీట్లు అదనంగా పెరగొచ్చు. వైసీపీ మాత్రం వంద సీట్లకు పైగా సాధించి మళ్లీ అధికారాన్ని చేపడుతుందనే గట్టి నమ్మకంతో ఉన్నారు. అందుకోసం మార్చి నుంచి జగన్?పల్లె నిద్ర పేరుతో జనంలోకి వెళ్లనున్నారు.175 నియోజకవర్గాల్లో 180 రోజుల కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. దీంతో టీడీపీని ప్రత్యర్థిగా పెట్టుకొని మళ్లీ విజయాన్ని సొంతం చేసుకోవాలని పక్కా ప్రణాళికతో జగన్?అడుగులు వేస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

# శ్రీకాళహస్తి ఆలయంలో మంగ్లీ పాట చిత్రీకరణపై వివాదం,

తిరుపతి, ఫిబ్రవరి 22, శ్రీకాళహస్తి ఆలయంలో సింగర్ మంగ్లీ పాట చిత్రీకరణపై వివాదం నెలకొంది. ఆలయంలోకి సెల్ఫోన్లు, కెమెరాలకు అనుమతి లేదని ఆలయ అధికారులు, పాలక మండలి ఆంక్షలు ఉన్నాయి. అయినా కాలభైరవ ఆలయం, రాహుకేతు పూజల మండపంలో పాట చిత్రీకరణపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగ్లీ పాట చిత్రీకరణపై దేవస్థానం అధికారులు నోరు మెదపడంలేదు. దక్షిణ భారతదేశంలో ప్రముఖ వాయు లింగ క్షేత్రంగా ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల సింగర్ మంగ్లీ చిత్రీకరించిన పాట వివాదాస్పదంగా మారింది. శ్రీకాళహస్తీ ఆలయంలోకి ఎటువంటి సెల్ఫోన్లు, కెమెరాలు, అనుమతించమంటూ ఆలయ అధికారులు, పాలక మండలి విధించిన ఆంక్షలు పక్కన పెట్టి ఆలయ అధికారులే మంగ్లీ పాటల చిత్రీకరణకు అనుమతించారు. ఆలయం లోపలికి కెమెరాలు తీసుకుని వెళ్లి పాట చిత్రీకరణ చేసినట్లు తెలుస్తోంది. ముక్కంటి ఆలయంలోనే పాటలు చిత్రీకరణ రాహుకేతు సర్ప దోష పూజ మండపంలో, కాళభైరవ ఆలయం ముందు భాగంలో మంగ్లీ పాటను చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. శ్రీ జ్ఞానప్రశూంనాభ, వాయులింగేశ్వరుడి కొలువైవున్న కాళహస్తిలో సింగర్ మంగ్లీ బృందం శివరాత్రి పాట చిత్రీకరించారు. ముక్కంటి ఆలయంలో పాట చిత్రీకరణకు అనుమతి ఎవరు ఇచ్చారన్నది ప్రశ్నార్థకంగా మారింది. శివరాత్రికి పది రోజుల ముందు పాట చిత్రీకరణ అయినట్టు తెలుస్తోంది. పాట చిత్రీకరణలో శ్రీకాళహస్తి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ అర్ధగిరిస్వామి, మిగిలిన స్వాములు ఉండడం విశేషం. అసలు ఆలయంలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, కెమెరాలు, సెల్ ఫోన్లు తీసుకు వెళ్లకూడదని నిషేధం ఉన్నా మంగ్లీ బృందం ఏవిధంగా ఆలయంలో పాటను చిత్రీకరించారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. స్వామి, అమ్మవార్ల బ్రహ్మోత్సవాల సమయంలో, మరీ ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలోనే గడిపే స్థానిక శాసనసభ సభ్యుడు బియ్యపు మధుసూధన్ రెడ్డి, ఆలయ ఈ.ఓ. సాగర్ బాబులకు తెలియకుండానే మంగ్లీ బృందం పాట చిత్రీకరణ చేశారా అనేది భక్తులు ప్రశ్నిస్తున్నారు.కాలభైరవ స్వామి, అమ్మవారి ఆలయం, ఆలయంలో ఉన్న స్పటిక లింగం వరకు మంగ్లీ బృందం నృత్య ప్రదర్శన జరిగింది. ఈ విషయాన్ని ఆలయ అధికారులు, శాసనసభ సభ్యుడు ఎందుకు గోప్యంగా ఉంచారన్నది తెలియాల్సి ఉంది. శివ భక్తులు, హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ఎందుకు ప్రవర్తించారని ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మీడియా ముందుకు రాకుండా ఆలయ ఈవో సాగర్ బాబు, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిలు మొహం చాటేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. దేవదాయశాఖ కార్యదర్శి నుంచి శ్రీకాళహస్తి ఆలయంలో పాట చిత్రీకరణకు అనుమతిని తీసుకున్న సమాచారం. ఇందుకు అనుగుణంగా జీవో విడుదల చేయగా, ఆ జీవోను అధికారులు, పాలక మండలి, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిలు గోప్యంగా ఉంచినట్లు సమాచారం. కాళహస్తి ఆలయంలో పాట చిత్రీకరణకు అనుమతి ఇవ్వడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పవిత్రను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారని మండిపడుతున్నారు భక్తులు.


## విజయనగరానికి మెడికల్ కాలేజీ

విజయనగరం, ఫిబ్రవరి 22, విజయనగరం జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. జిల్లా ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. త్వరలో జిల్లాలో మెడికల్ కాలేజీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం 2023-24 నుంచి వైద్య కళాశాల లో తరగతులు నిర్వహించేందుకు నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతి మంజూరు చేసింది. ఈ విషయాన్ని విజయనగరం జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారి వెల్లడించారు. మెడికల్ కాలేజీలో ప్రస్తుతం 150 సీట్లతో ఎం.బి.బి.ఎస్. ప్రథమ సంవత్సరం తరగతులు మంజూరు చేసేందుకు నేషనల్ మెడికల్ కమిషన్ ఆమోదం తెలిపింది. వచ్చే విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీ ఫస్ట్ బ్యాచ్ ప్రవేశాలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఏపీలో కొత్తగా 16 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు కాగా, అందులో అనుమతులు పొందిన ఫస్ట్ కాలేజీ విజయనగరం జిల్లాదే. జాతీయ మెడికల్ కమిషన్ బృందం ఫిబ్రవరి 3న వైద్య కళాశాల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం అనుమతులు మంజూరు చేసినట్టు జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారి వెల్లడించారు. ఇప్పటికే రూ.500 కోట్ల వ్యయంతో వైద్య ఆరోగ్య మౌళిక సదుపాయాల సంస్థ ఆధ్వర్యంలో వైద్య కళాశాల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి.గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను తాత్కాలికంగా ప్రారంభించేందుకు, జిల్లా సర్వజన ఆసుపత్రిలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆసుపత్రిలో ఆధునిక వసతులను కల్పించడంతో పాటు హాస్పిటల్ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దారు. మొత్తం 30 పడకలతో ఎస్ఐసియు, ఐసియు, ఎస్ఐసియు సదుపాయాలను ఏర్పాటు చేశారు. గ గర్భిణులు, చిన్న పిల్లల కోసం ఆసుపత్రిని అభివృద్ధి చేశారు. సుమారు 8.6 కోట్ల రూపాయల ఖర్చుతో అవసరమైన భవనాలను నిర్మించి, వసతులను కల్పించారు. వాటితో పాటు ఔట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ రూమ్, లెక్చర్ గ్యాలరీని నిర్మించడంతో పాటు ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, వైద్య నిపుణులు, ఇతర సిబ్బంది నియామకాలను దాదాపుగా పూర్తి చేసినట్లు తెలుస్తోంది.ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రి విడదల రజని ఇటీవల పరిశీలించారు. రాష్ట్రంలో మొత్తం 16 ప్రభుత్వ కాలేజీలను మంజూరు చేయగా, అనుమతి లభించిన తొలి ప్రభుత్వ మెడికల్ కాలేజీగా విజయనగరం కాలేజ్ నిలిచింది. గాజులరేగ వద్ద రూ.500 కోట్లతో వైద్య కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. సుమారు 35 కోట్ల రూపాయలతో, పీవీబీ స్ట్రక్చర్ విధానంలో, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ భవనాన్ని త్వరలో ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కొత్త మెడికల్ కాలేజీ పనులు త్వరలోనే పూర్తి చేసి కొత్త కాలేజీ భవనం నుంచే ఎంబీబీఎస్ తొలి ఏడాది విద్యార్థులకు క్లాసులు నిర్వహించనున్నారు.

## పద కవితా పితామహుడు, వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమయ్య

### -నేడు ఆయన వర్ధంతి

అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు వైశాఖమాసం విశాఖ నక్షత్రంలో ఒక శుభలగ్నంలో మూడు గ్రహాలు ఉన్నత దశలో వుండగా నారాయణసూరి, లక్కమాంబలకు నందకాంశమున పుత్రోదయమైనది, మగశిశువు గా ఉదయించాడు. సర్వధారి సంవత్సరం వైశాఖ శుద్ధ పూర్ణిమ నాడు (మే 9, 1408) కడప జిల్లా లోని రాజంపేట మండలం తాళ్ళపాక గ్రామములో అన్నమయ్య జన్మించాడు. 8వ యేట అన్నమయ్యకు ఆయన గురువు ఘనవిష్ణు దీక్షనొసగినపుడు అన్నమాచార్య నామం స్థిరపడింది. నారాయణసూరి ఆ శిశువునకు ఆగమోక్తంగా జాతకర్మ చేశాడు.అన్నమాచార్య తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు (సాధారణ భాషలో గేయాలను కూర్చేవారు). అన్నమయ్యకు పదకవితా పితామహుడు అని బిరుదు ఉన్నది. దక్షిణాపథంలో భజన సాంప్రదాయానికి, పదకవితాశైలికి ఆద్యుడు. గొప్ప వైష్ణవ భక్తుడు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ని, అహోబిలము లోని నరసింహ స్వామి ని, ఇతర వైష్ణవ సంప్రదాయ దేవతలను కీర్తిస్తూ 32వేలకు పైగా కీర్తనలు రచించాడు . అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలలో భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం, భావలాలిత్యం పెనవేసికొని ఉంటాయి.కన్నడ వాగ్గేయకారుడు పురందరదాసు అన్నమయ్యను శ్రీనివాసుని అవతారంగా ప్రశంసించాడంటారు. (సాక్షాత్తు శ్రీమహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని శ్రీవైష్ణవసంప్రదాయంలో నమ్మకం ఉన్నది. ప్రధాన మందిరంలో ఘంట అవతారమని కూడా అంటారు). త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనాచార్యులకు అన్నమయ్య మార్గదర్శకుడు. చందమామ రావే జాబిల్లి రావే అంటే వేంకటేశుడు ముద్దలు తిన్నాడో తినలేదో కానీ, తెలుగు పిల్లలు మాత్రము గబుక్కున తింటారు. జోలాయ్యతానంద జో జో ముకుందా అంటే ముకుందుడు నిద్ర పోతాడో లేదో కానీ తెలుగు పిల్లలు మాత్రము హాయిగా నిద్ర పోతారు. అన్నమయ్య పాటలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలు. అవి తెలుగు సంస్కృతిలో ఒక భాగమై పోయినాయి; జనాల నోళ్ళలో నానుకొని పోయినాయి. తుమ్మెద పాటలు, గొబ్బిళ్ళ పాటలు, శృంగార గీతాలు, ఆధ్యాత్మిక పదాలు - ఇలా మొత్తము ముప్పై రెండు వేల పాటలు వ్రాసాడు.95 సంవత్సరాలు పరిపూర్ణ జీవితం గడిపిన అన్నమయ్య దుందుభి నామ సంవత్సరం ఫల్గుణ బహుళ ద్వాదశి నాడు (1503 ఫిబ్రవరి 23) పరమపదించాడు. రాగిరేకులమీద వ్రాసిన తిధుల కారణంగా అతని జన్మ, మరణ దినాలు తెలుస్తున్నాయి.



## ఈ సారి డొక్కాకే పక్కా



గుంటూరు, ఫిబ్రవరి 22, వైసీపీ అధినేత జగన్ ఎమ్మెల్సీ సీట్లను ఖరారు చేశారు. పద్దెనిమిది మంది అభ్యర్థుల పేర్లను వైసీపీ ప్రకటించింది. అయితే అందులో డొక్కా మాణిక్యవరప్రసాద్ పేరు లేదు. దీంతో డొక్కాను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అభ్యర్థిగా బరిలోకి దించుతారని దాదాపు కన్ఫర్మ్ అయిపోయింది. అక్కడ ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్న ఉండవల్లి శ్రీదేవికి ఈసారి టిక్కెట్ లేనన్నదేనని స్పష్టంగా ఎవరికైనా అర్థమవుతుంది. జగన్ తీసుకున్న ఈ నిర్ణయంతో ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అనుచరులు నిరాశలోకి వెళ్లిపోయారు. తమ ఎమ్మెల్యేను దూరం పెట్టడానికే డొక్కా మాణిక్యవరప్రసాద్ కు ఎమ్మెల్సీగా తిరిగి ఎంపిక చేయలేదన్నది వారికి అర్థమయిపోయింది.డొక్కా మాణిక్య వరప్రసాద్ ఎమ్మెల్సీ పదవీ కాలం వచ్చే నెల 29వ తేదీతో ముగియనుంది. గతంలో ఎమ్మెల్సీగా ఉన్న పోతుల సునీతతో పాటు మరికొందరికి పదవులు రెన్యువల్ చేశారు. కానీ డొక్కా మాణిక్యవరప్రసాద్ పేరు మాత్రం జాబితాలో కన్పించ లేదు. అంటే డొక్కాను శాసనసభ ఎన్నికల్లో బరిలోకి దించాలన్న ఆలోచనతోనే జగన్ ఆయనకు ఎమ్మెల్సీ టిక్కెట్ ఖరారు చేయలేదన్నది ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. డొక్కా అనుచరుల్లోనూ అదే ధీమా వ్యక్తమవుతుంది. ఇప్పటికే డొక్కాను తాడికొండ నియోజకవర్గంలో సమన్వయ కర్తగా పార్టీ హైకమాండ్ నియమించింది.నిజానికి ప్రస్తుత ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిపై తాడికొండ నియోజకవర్గంలో వైసీపీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. సొంత పార్టీ నేతలే ఆమెపై అధినాయకత్వానికి ఫిర్యాదులు చేస్తున్నారు. ఎమ్మెల్యే నియోకవర్గంలోని గ్రామాల్లోనూ పర్యటించలేక పోతున్నారు. హైదరాబాద్ లో వైద్య వృత్తిలో ఉన్న ఉండవల్లి శ్రీదేవిని జగన్ తీసుకు వచ్చి తాడికొండ నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. గత ఎన్నికల్లో జగన్ హవాతో ఆమె విజయం సాధించారు. విజయం సాధించినప్పటి నుంచి సొంత పార్టీ కార్యకర్తలతోనే ఆమె పొసగడం లేదు. దీంతో ఉండవల్లి శ్రీదేవిపై హైకమాండ్ కొంత ఆగ్రహంగానే ఉంది. గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమానికి కూడా సరిగా నిర్వహించలేకపోతున్నారు.ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి ఎంపీ నందిగం సురేష్, పార్టీ సమన్వయకర్త డొక్కా మాణిక్యవరప్రసాద్ మధ్య పడటం లేదు. తాడికొండ నియోజకవర్గంలో మూడు వర్గాలుగా విడిపోయి హైకమాండ్ కు తలనొప్పిగా తయారయింది. నందిగం సురేష్ ది కూడా అదే ప్రాంతం కావడంతో ఆయన కూడా అక్కడ ఫోకస్ పెట్టడంతో ఉండవల్లి శ్రీదేవి అనేక సార్లు ఇబ్బందులు పడ్డారు. వచ్చే ఎన్నికల్లో ఉండవల్లి శ్రీదేవికి టిక్కెట్ ఇస్తే తాము సహకరించేది లేదని తెగేసి చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమె సీటుపై ఎప్పటినుంచో అనుమానాలున్నాయి. ఆ అనుమానాలకు తగినట్లుగానే ఇప్పుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ కు ఎమ్మెల్సీ టిక్కెట్ ఇవ్వకపోవడం కూడా కారణం అదేనంటున్నారు. జగన్ ఫైనల్ డెసిషన్ అదేనని, ఉండవల్లి శ్రీదేవికి ఈసారి టిక్కెట్ లేనట్లేనన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. శాసనసభకు పోటీ చేయడానికి డొక్కా మాణిక్యవరప్రసాద్ ఇక సిద్ధమవ్వాల్సి ఉంటుంది.

## బెజవాడ ఆస్పత్రికి పట్టాభి....

విజయవాడ, ఫిబ్రవరి 22, టీడీపీ ఆఫీస్‌పై వంశీ అనుచరుల దాడి ఘటనతో గన్నవరంలో హైటెన్షన్ కంటిన్యూ అవుతోంది.! ఇటు నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. సోమవారం దాడి జరిగిన సమయంలో అక్కడ తాను లేనని.. ఉంటే అక్కడితో ఆగేది కాదని అన్నారు వల్లభనేని వంశీ. వంశీ తీరుపై టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సవాళ్లు-ప్రతిసవాళ్లతో హైవోల్టేజ్ హీట్ నెలకొంది. ఈ క్రమంలోనే నిన్న పోలీసులు అరెస్ట్ చేసిన టీడీపీ నేత పట్టాభిరామ్‌కు. విచారణ జరిపిన స్థానిక కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆయనతో పాటు మరో 10 మంది టీడీపీ నేతలకు కూడా ఇదే రకమైన తీర్పునిచ్చింది కోర్టు. అయితే పట్టాభికి చికిత్స అందించాలని టీడీపీ నేతల కోరడంతో.. చికిత్స నిమిత్తం విజయవాడ ఆస్పత్రికి ఆయనను తరలించారు అధికారులు. తాజా పరిణామాల నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు.. పట్టాభిరామ్ ఇంటికి చేరుకుని ఆయన భార్య చందనను ధైర్యం చెప్పారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరగడం తెలిసిందే. ఈ సందర్భంగా టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభిరామ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు నేడు గన్నవరం కోర్టులో హాజరుపరిచారు. పట్టాభి, తదితరులపై గన్నవరం సీఐ కనకారావు ఫిర్యాదు మేరకు కేసులు నమోదైనట్టు తెలుస్తోంది. పట్టాభి, తదితరులు ప్రాణహాని కలిగించేందుకు యత్నించారని ఫిర్యాదు దాఖలైంది. తనను కులం పేరుతో దూషించారని సీఐ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ఏ1గా పట్టాభి, ఏ2గా దొంతు చిన్నా, ఇంకా మరికొందరిపై కేసులు నమోదు చేశారు. టీడీపీ నేతలపై హత్యాయత్నం, అట్రాసిటీ సెక్షన్లతో కేసు నమోదయ్యాయి. ఈ ఘర్షణలకు సంబంధించి మొత్తం 14 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు వారిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా పోలీసులు రిమాండ్ రిపోర్ట్ సమర్పించారు. పట్టాభి స్పందిస్తూ, తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని న్యాయమూర్తికి తెలిపారు. తోట్లవల్లూరు పీఎస్ లో తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని వెల్లడించారు.పీఎస్ లో అడుగుపెట్టేసరికి అక్కడంతా చీకటిగా ఉందని తెలిపారు. ముసుగువేసుకుని ముగ్గురు వ్యక్తులు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి, తనను వేరే గదిలోకి ఈడ్చుకెళ్లి



ముఖానికి టవల్ చుట్టి కొట్టారని పట్టాభి వివరించారు. అరికాళ్లు, అరచేతులపై తీవ్రంగా కొట్టారని న్యాయమూర్తికి తెలిపారు. వాదనలు విన్న అనంతరం పట్టాభి, తదితరులు రెండు వారాల రిమాండ్ విధించారు. పట్టాభికి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు పట్టాభి భార్య చందన మీడియాతో మాట్లాడుతూ.. తన భర్తను కొట్టారని ఆరోపించారు. తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఆయనను కొట్టారని చందన అన్నారు. ముగ్గురు వ్యక్తులు ముసుగులు వేసుకొచ్చి కొట్టారని.. తన భర్తకు ప్రాణహాని వుందని ఆమె ఆరోపించారు. అయితే గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటన తర్వాత తన భర్త కొమ్మారెడ్డి పట్టాభిరాం కనిపించడం లేదంటూ ఆయన భార్య చందన ఆందోళనకు దిగారు. నిన్న(సోమవారం) సాయంత్రం అరెస్ట్ చేసిన తన భర్తను పోలీసులు ఎక్కడికి తీసుకెళ్లారో తెలియడం లేదు? ఆయనకు ఏదయినా హాని తలపెడితే సీఎం జగన్, డిజిపి బాధ్యత వహించాల్సి వుంటుందన్నారు. భర్త ఆచూకీ తెలపాలంటూ చందన డిజిపి ఇంటిముందు ధర్నాకు సిద్దమవగా పోలీసులు అడ్డుకున్నారు.. దీంతో తన ఇంటిముందే కుటుంబ సభ్యులతో కలసి దీక్ష చేపట్టారు. భర్త ఆఛూకీ కోసం ఆందోళన చేపడుతున్న చందనకు ఫోన్ చేసి పరామర్శించిన వైసిపి రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు ధైర్యం చెప్పారు. ఏపీ నూతన గవర్నర్ నజీర్‌ను కలిసి పరిస్థితిని వివరిస్తానని.. అధైర్యపడొద్దని చందనకు భరోసా ఇచ్చారు రఘురామ.

## పారిశ్రామిక వృద్దే లక్ష్యం

విశాఖపట్నం పారిశ్రామిక రంగంలో విశేషమైన వృద్ధిని సాధించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖలో మార్చి 3, 4 తేదీల్లో రెండు రోజుల గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023ని నిర్వహించనుంది. ఈ సమ్మిట్ ముఖ్య ఉద్దేశ్యం ఏపీలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అపార అవకాశాలను ప్రభుత్వం అందిస్తోంది. ఈ సమ్మిట్లో, రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ల బలమైన ఉనికిని, కల్పించనున్న మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం, ప్రతిభావంతులైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను ప్రదర్శిస్తుంది. రాష్ట్రంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, పెద్ద ఎత్తున పారిశ్రామిక పెట్టుబడుల ను రాబట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి అమర్నాథ్ మంగళవారం పరిశీలించారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు పలువురు పారిశ్రామిక దిగ్గజాలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో రాష్ట్రానికి రాబోతున్నారని చెప్పారు.

## మన ఊరు పుట్టినరోజు వేడుకకు రండి : ఎమ్మెల్యే భూమన

తిరుపతి, ఫిబ్రవరి 22తిరుపతి పుట్టినరోజు కార్యక్రమానికి రావాలని కోరుతూ తిరుపతి పాత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందర ఏర్పాటు చేసిన ఫ్లెక్సిని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, మానవ వికాస వేదిక కన్వీనర్లు సాకం నాగరాజు, శైల కుమార్ లతో కలిసి ఫ్లెక్సిలను ఆవిష్కరించిన అనంతరం వేడుకలకు సంబంధించిన స్టిక్కర్లను ఆటోలకు స్వయంగ అతికించిన ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ 24వ తేది శుక్రవారం తిరుపతి నగరం పుట్టినరోజు పండుగ నిర్వహించడం జరుగుతున్నదని, శుక్రవారం ఉదయం 8 గంటలకు తిరుపతి శ్రీ గోవింధరాజస్వామి ఆలయం ప్రాంగణం నుండి ప్రారంభమయ్యే వేడుకలకు రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా భాగస్వామ్యం కావాలని కోరారు. 1130 ఫిబ్రవరి 24వ తేది సౌమ్యానామ సంవత్సరం పాల్గుణ పౌర్ణమి, ఉతరా నక్షత్రం సోమవారం నాడు భగవద్ రామానుజుచార్యులు గోవింధరాజస్వామిని ప్రతిష్టించి, నాలుగు మాడాల వీధులను ఏర్పరిచి తిరుపతి నగరానికి పునాది వేయడం జరిగిందని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, కార్పొరేటర్లు రామస్వామి




వెంకటేశ్వర్లు, నరసింహాచారి, కో ఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, దేవదానం, అశోక్ కుమార్ రెడ్డి, బాలిశెట్టి కిశోర్, లవ్లీ వెంకటేశ్వర్లు, గీత, కవిత, శాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేవలే సంతృప్తినిస్తాయి

### పద్మశ్రీ డాక్టర్ చంద్రశేఖర్

కాకినాడ, ఫిబ్రవరి 22 చేసిన సేవలు మానవ జీవితంలో ఎంతో సంతృప్తినిస్తాయని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ అన్నారు. భారతదేశంలోని సుమారు 90 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి విద్య, వైద్యం, తాగునీరు ఇతర మౌలిక సౌకర్యాలు లేకుండా జీవనం సాగించడం పట్ల తాను ఎంతగానో ఆవేదన చెందినట్లు ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మంగళవారం రాత్రి కాకినాడలోని రామారావు పేట లో ఉన్న లైన్స్ కమ్యూనిటీ హాల్లో డాక్టర్ చంద్రశేఖర్ కు బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ పురస్కార గ్రహీత చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను విద్య, వైద్యం నిమిత్తం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని చెప్పారు. తనకి ఈ పద్మశ్రీ పురస్కారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పురస్కారం తాను చేసిన సేవలకు చెందుతుందని, తనను ప్రోత్సహించిన వాళ్లకు ఆయన అభినందనలు తెలిపారు. తాను ఏదో సేవ చేయాలనే లక్ష్యంతో నాడు ఆసుపత్రిని, విద్యాలయాన్ని ప్రారంభించి ఎంతోమందికి సేవలందించినట్లు చెప్పారు. అందువలన తాను ఈ పురస్కారానికి అర్హులైనట్లు పేర్కొన్నారు. సేవకులు ఇదే విధానాన్ని అలవర్చుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తాను ఆసుపత్రిలో కంటికి వైద్యం చేసిన రోగి ఇంటికి వెళ్లేటప్పుడు బయటకు వచ్చి చుట్టూ ఉన్న ప్రకృతి, వ్యక్తులను చూసినప్పుడు వారు పొందుతున్న అనుభూతిని చూసి ఎంతగానో సంతృప్తి చెందుతున్నట్లు సంకురాత్రి చెప్పారు. చేసిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుంటాయని ఇదేనా నేను తెలుసుకున్నదన్నారు. అనంతరం డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ను శాలువులతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ అధ్యక్షుడు దాకమర్రి శంకర్, కార్యదర్శి బాదం బాలకృష్ణ, కొల్లేపల్లి మురళీకృష్ణ, దాసరి సాయి కృష్ణ, పైడా శ్రీరామ్, జీవీఎస్ గాంధీజీ, పైడా సోమేశ్వరరావు, పైడా వెంకటనారాయణ, డి విజయలక్ష్మి, అషిక, లయన్స్ క్లబ్, ఐ బ్యాంక్, కిరణ్ కంటి ఆసుపత్రి చెందిన వైద్యులు, సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ తో ఒలింపిక్ సంఘం భేటీ

కర్నూలు కర్నూల్ మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ తో జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షలు రామాంజనేయులు ప్రతినిధులు భేటీ అయ్యారు. వేసవి సెలవుల్లో చిన్నారి విద్యార్థులకు క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ,అందుకు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఆర్థిక సహాయంతో క్రీడా సౌకర్యాలను పరికరాలను సమకూర్చాలని సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు కమిషనర్ను కోరారు.13 రోజుల్లోపల ఎక్కడెక్కడ శిక్షణ శిబిరాలను నిర్వహించేది ,తమకు సమాచారం డాక్యుమెంట్ను అందజేయాలని కోరగా అందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలిపారు.మే 1 నుంచి 31 ఉత్తది వరకు నెల రోజులపాటు వేసవి శిక్షణ శిబిరాలు కర్నూలు నగరంలోనికి చిన్నారులకు శిక్షణ ఇస్తున్నట్లు ఒలింపిక్ సంఘం తెలిపింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్బాల్ వ్యవస్థాపక కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు కొల ప్రతాప్ ,జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి నాగరత్నమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని నిర్లక్ష్యం చేసిన కొడుకుకు జైలు శిక్ష

నరసాపురం వృద్ధాప్యంలో ఉన్న కన్న తల్లిదండ్రులని నిర్లక్ష్యం చేసేవారికి ఇదో హెచ్చరిక. వృద్ధులకు కూడా ప్రత్యేక చట్టాలు ఉంటాయి.. ఎవరైనా వాటిని అతిక్రమిస్తే జైలు శిక్ష తప్పదని నిరూపించారు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం సబ్ కలెక్టర్ సూర్య తేజ... సబ్ డివిజన్ మెజిస్ట్రేట్ హోదాలో ఆయనకు ఉన్న అధికారాలను వినియోగించి వృద్ధాప్యంలో ఉన్న తల్లిని చిత్రహింసలకు గురి చేస్తున్న కొడుకు , కోడలకు రెండు వారాలు జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు చెప్పారు.నరసాపురం పట్టణానికి చెందిన పుల్లూరి నాగమణి భర్త చనిపోవడంతో కొడుకు వెంకన్న బాబు దగ్గర ఉంటుం ది.. అయితే గత కొంతకాలం గా కొడు కు కోడలు రేవతీలు ఇద్దరూ నాగమణి ని చిత్రహింసలు పెడుతున్నారు. తిండి సరిగా పెట్టకపోవడం, బాత్రూం కి వెళి తే తలుపు వేయటం, తల్లిని కొట్టడం వంటి దుర్మార్గ చర్యలకు పాల్పోవటం తో నాగమణి గత ఏడాది జూన్ నెలలో సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేసింది. స్వీక రిం చిన సబ్ కలెక్టర్ సూరితేజ ముందుగా కొడుకు కోడలను పిలిపించి కౌన్సిలింగ్ చేశారు. అయినా వారి పద్ధతి మారలేదు. దీంతో సబ్ కలెక్టర్ తన పరిధిలో ఉన్న ట్రిబ్యునల్ కోర్టులో విచారణ చేపట్టారు. ఇందులో కొడుకు కోడలు వృద్ధురాలైన నాగమణిని చిత్రహింసలు పెట్టడం వాస్తవమని తెలియడంతో వీరిద్దరికి జైలు శిక్ష విధించి, వారు ఉంటున్న ఇల్లును ఖాళీ చేసి, అందులో నాగమణి నివాసం ఉండే విధంగా, కింద ఉన్న పోర్షన్ అద్దెకిచ్చి, వచ్చే అద్దెతో ఆమె జీవనం సాగించేలా తీర్పు చెప్పారు. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ హోదాలో సబ్ కలెక్టర్ తీర్పు పై బాధితురాలు నాగమణి సంతృప్తిని వ్యక్తం చేసింది కొడుకు కోడలు తనను చిత్రహింసలు గురి చేశారని, తన ఇల్లు తనకు అప్పగిస్తే చాలునని బావో ద్రే కానికి గురయింది.

### తిరుపతిలో అంబరాన్ని అంటిన కవలల దినోత్సవ సంబరాలు

తిరుపతి తిరుపతిలో కవలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 60 మందికి పైగా వివిధ రాష్ట్రాల నుండి కవలలు పాల్గొన్నారు. తిరుపతిలో నివసిస్తున్న కవలలు హేమవతి, హేమలత గత 15 సంవత్సరాలుగా కవలల దినోత్సవం వేడుకలను తిరుపతిలో నిర్వహిస్తూ వస్తున్నారు. వీరు ఆంధ్ర మరియు తెలంగాణలోనే కాక వివిధ రాష్ట్రాలు మరియు దేశాల నుండి వచ్చిన కవలలను ఒక వాట్సాప్ సమూహం ద్వారా ఉంచుతూ ఇటువంటి కార్యక్రమాన్ని ప్రతి ఏడూ తిరుపతిలో నిర్వహిస్తున్నారు. వీరు ఇరువురు బెంగళూరు లోని ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తూ కవలలుగా వారికున్న సంతోషాన్ని ఇలా సమూహంగా అందరితో పంచుకోవాలని ఈ కవలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమూహంలో ఇప్పటికీ దాదాపుగా 50 మంది కవలలు ఉన్నారు. ప్రతి ఏడు ఫిబ్రవరి 22న కవలల దినోత్సవాన్ని వీరు తిరుపతిలో నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి ఈ కార్యక్రమం తిరుపతిలో పద్మావతి పురం లో స్థానికంగా గల ఎలైట్ పార్క్ హోటల్లో నిర్వహించారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో దాదాపుగా 60 మందికి పైగా కవలలు పాల్గొన్నారు వీరిలో చిన్న పిల్లలు మరియు పెద్దవాళ్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కవలలకు నృత్య పోటీలు పెట్టి వారికి బహుమతులను అందజేస్తారు.

## కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

విశాఖపట్నం విశాఖలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఉత్కంట భరితంగా సాగుతోంది. నామినేషన్ వేసే ప్రక్రియను ఆయా రాజకీయ పార్టీలు అట్టహాసంగా నిర్వహిస్తున్నాయి.బీజేపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్సీ మాదవ్ మరోసారి బీజేపీ నుంచి పోటీలో నిలిచారు.వైసీపీ నుంచి సీతంరాజు సుధాకర్ బరిలో నిలిచారు.వీరి నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీగా తరలివచ్చిన నాయకులు ... అనంతరం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయానికి అదిక సంఖ్యలో కార్యకర్తలు,నాయకులు తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది.

## గొర్రెలు, మేకలకు నట్టల మందులు త్రాగించు కోవాలి

### డాక్టర్ జి వి రమేష్ జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక అధికారి

నాగర్ కర్నూలు జిల్లా లోని అన్ని గ్రామాలలో నేటి నుండి 28-2-23 వరకు నిర్వహించే ఉచిత నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని గొర్రెల మరియు మేకల పెంపకం దార్లు ఉపయోగించుకొని వారి మందలకు నట్టల నివారణ చేయించుకో వలసినదిగా జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్ కోరారు. వెల్దండ మండలం రాగాయిపల్లె గ్రామం లో నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. నట్టల నివారణ మందులు త్రాగించడం వలన జీవాలు ఆరోగ్యంగా ఉంటాయి, ఇతర వ్యాధులు దరిచేరవు, ప్రతి గొర్రె కనీసం 2 కిలోల బరువు పెరుగతుంది, ఆరోగ్యమైన పిల్లలకు జన్మనిస్తాయి. జీవాలలో ఈతల మధ్య కాలం తగ్గుతుంది, ఒకటి కంటే ఎక్కువ పిల్లలు పుట్టే అవకాశాలు ఉంటాయి. అత్యధిక మాంసాహారులు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన మాంసాన్ని అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్క పెంపకం దార్లు తీసుకోవాలి. జీవాల మేపు విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మేలు జాతి పశుగ్రాసాలను ముక్కలుగా చేసి అందించాలి, సమీకృత దాన రోజుకు ప్రతి గొర్రె కు 100 గ్రాముల చొప్పున అందించాలి. ముఖ్యంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి విత్తనపు పొట్టేళ్లను మార్చాలి.విత్తనపు పొట్టేలును వేరే గ్రామం నుండి ఎంపిక చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండలంలోని రాగాయిపల్లి, పలుగుతండ, చౌదర్ పల్లి, శంకర్కొండ తండ గ్రామాలలో నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు... ఈ కార్యక్రమంలో సర్పంచులు అచ్చాలు, గాలమ్మ, కొమ్మా , బక్య నాయక్, ఎంపీటీసీ మోతిలాల్ నాయక్,మండల పశు వైద్య అధికారి డాక్టర్ శ్యాం సుందర్, గ్రామ ప్రాథమిక గొర్రెల కాపరులు అద్యక్షుడు కొండల్ , సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీనివాసులు, తిరుపతయ్య, సాయిబాబా, బాలు మరియు రైతులు మెండే బాలయ్య, శవ్వ పెంటయ్య, మేండే జంగయ్య , మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా లో ఆయనకు ఆయనే సాటి

### తాను గెలవడమే కాదు నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించిన ఘనుడు

### ఆయనే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



బద్వేలు ఆయన ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగి అనుకోకుండా బద్వేలు నియోజకవర్గ రాజకీయాల్లోకి ప్రవేశించారు ఇది జరిగి రెండు దశాబ్దాలకు పైగా అయింది బద్వేలు నియోజకవర్గ వైకాపా రాజకీయాలను శాసిస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తో ఆయన కుటుంబంతో మొదటినుంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తో ఉన్న సంబంధాల కారణంగా ఆయన ఆశీస్సులతో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు అంతవరకు బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను శాసిస్తున్న మాజీ ఎమ్మెల్యే సీనియర్ నేత డాక్టర్ శివరామ కృష్ణారావును కాదని అప్పుడే రాజకీయాల్లోకి వచ్చిన గోవింద్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ బద్వేలు అసెంబ్లీ స్థానానికి టికెట్ ఇచ్చారు అప్పటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే విజయమ్మ తో గోవిందరెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు ఆ తర్వాత బద్వేల్ అసెంబ్లీ స్థానం రిజర్వు కావడంతో రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తిరుపతిలో ఉద్యోగం చేసుకుంటున్న పోరుమామిళ్ల వాసి పీఎం కమలమ్మను రాజశేఖర్ రెడ్డి కి పరిచయం చేసి ఆమెకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించడంతోపాటు ఆమె విజయానికి కారకులయ్యారు ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాల్లో రాజశేఖర్ రెడ్డి మృతి చెందడం ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీ పెట్టడంతో కాంగ్రెస్ పార్టీలో ఉన్న గోవిందరెడ్డి ఆయన అనుచరులు ఆ పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు అప్పటినుండి ఇప్పటివరకు ఆయన బద్వేలు నియోజకవర్గ వైకాపా రాజకీయాలను శాసిస్తూ వస్తున్నారు మృదు స్వభావి నీగర్వి అయినగోవింద్ రెడ్డి అందరితో కలుపుగోలుగా ఉంటారు అవినీతికి ఆయన ఆమడ దూరం అని చెప్పాలి ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో ఆయనకు మొదటినుంచి మంచి సంబంధాలు ఉన్నాయి 2014 ఎన్నికల్లో తాను ప్రతిపాదించిన వ్యక్తికే జగన్మోహన్ రెడ్డి బద్వేల్ అసెంబ్లీ వైకాపా టికెట్ ఇచ్చారు పులివెందులలో మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న బద్వేల్ ప్రాంతవాసి తిరువీధి జయరాములకు వైకాపా టికెట్ ఇవ్వడం జరిగింది జయ రాములు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి అండదండలతో విజయం సాధించారు గెలిచిన కొద్దికాలానికి జయ రాములు అప్పట్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీలో చేరారు 2019 ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా డాక్టర్ వెంకటసుబ్బయ్యకు టికెట్ ఇప్పించి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించారు గెలిచిన కొద్ది కాలానికి ఎమ్మెల్యే వెంకటసుబ్బయ్య అనారోగ్యంతో మృతి చెందారు ఆ తర్వాత జరిగిన బద్వేల్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య సతీమణి డాక్టర్ సుధాకు వైకాపా టికెట్ ఇప్పించారు ఉప ఎన్నికల్లో డాక్టర్ సుధా 90000 పైగా మెజార్టీతో విజయం సాధించారు బద్వేల్ అసెంబ్లీ రిజర్వు కాకముందు తాను ఎమ్మెల్యేగా గెలవడమే కాకుండా రిజర్వ్ అయిన తర్వాత నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించిన ఘనత వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డికి దక్కుతుంది బద్వేల్ నియోజకవర్గ వైకాపా రాజకీయాలని ఆ పార్టీ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి కనుసన్నల్లో నడుస్తున్నాయనేది ఎవరు కాదనలేని నిష్ఠుర సత్యం

## నంద్యాల జిల్లా సచివాలయ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గా అనుముల మదులత

నంద్యాల :- గ్రామ వార్డ్ సచివాలయంలో పని చేస్తున్న మహిళ పోలిసులకు రాష్ట్ర స్థాయిలో సమస్యల పరిష్కారానికి ఆంధ్ర ప్రదేశ్ విలేజ్ వార్డ్ సెక్రటేరియట్ మహిళ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అధ్యక్షురాలిగా మహలక్ష్మి, జనరల్ సెక్రటరీ గా దుర్గం మధులత ఎన్నికయ్యారు. వీరి ఆధ్వర్యంలో రాష్ట్ర అడ్ హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా నంద్యాల జిల్లాకు చెందిన కనకాద్రి పల్లె మహిళ పోలీస్ జైత్ర శ్రీజ రెడ్డి( కొలిమిగుండ్ల ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక అయ్యారు. మహలక్ష్మి మధులత గార్ల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా అడ్ హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నంద్యాల జిల్లా కమిటీ అధ్యక్షురాలిగా అనుముల మధులత, జనరల్ సెక్రెటరీ గా కె. విజయలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కళావతి, వైస్ ప్రెసిడెంట్ గా లలితమ్మ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గా మావున్ని,ఆర్గనైజింగ్ సెక్రటరీగా అత్తర్ గౌసియ, ట్రెజరర్ గా సుజాత, జాయింట్ సెక్రటరీ గా తేజ, కుశలకుమారి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా రేవతి, మైమున్నిసా,ప్రసన్న, శకుంతల, ఇంద్రావతి,జయంతి,యశోద రాణి, హారిక లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైత్ర శ్రీజ రెడ్డి తెలిపారు. అసోసియేషన్ ఏర్పాటుపై గ్రామ వార్డ్ సచివాలయం మహిళ పోలీసులు హర్షం వ్యక్తం చేశారు. మహిళ పోలీసుల సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని జైత్ర శ్రీజ రెడ్డి, అనుముల మధులత మరియు ఎన్నిక అయిన సభ్యులు తెలిపారు.





## విద్యార్థులకు రాగి జావ

### 2 నుంచి పాఠశాలల్లో ప్రారంభం

### నేడు జిల్లాకు రెండు స్కూళ్ళలో మాక్ ఎక్సర్సైజ్ డ్రిల్

### రాగి జావా తయారీపై కుక్ కం హెల్పర్లకు శిక్షణ

బద్వేలు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా అదనపు ఆహారంగా రాగి జావను మార్చి రెండో తేదీ నుంచి బాల, బాలికలకు పంపిణీ చేయడానికి రంగం సిద్ధమవుతోంది. రాగుల పిండి, బెల్లంపొడితో తయారు చేసిన రాగిజావను ప్రతీ మంగళ, గురు, శనివారాల్లో విద్యార్థికి 150 మి.లీ. చొప్పున పంపిణీ చేయడానికి నిర్ణయించారు. కొత్తగా చేపట్టనున్న రాగిజావ పంపిణీని పాఠశాలల్లో ఉదయం తరగతులు ప్రారంభమయ్యేలోగా అంటే 8.45 గంటలకే విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించారు. కాగా రాగిజావ తయారీ నిమిత్తం కుక్ కం హెల్పర్లకు అదనపు పారితోషికం లేదా గౌరవ వేతనం పెంపుదలపై మంగళవారం వరకు ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. రాగుల పిండి, బెల్లం పొడిలను పదిరోజులకోసారి నేరుగా స్కూల్ పాయింట్‌కు ఓ ప్రైవేటు ఏజెన్సీ ద్వారా చేరుస్తారు. జావ నిమిత్తం విద్యార్థులకు ప్రత్యేకంగా స్టెయిన్‌లెస్ స్టీలు గ్లాసులను ఇచ్చే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.


## ది నైట్ మేనేజర్ లిప్‌లాక్‌లో శోభిత




'రమన్ రాఘవ్'మూవీతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన తెలుగు సోయగం శోభిత ధూళిపాళ. తెలుగులో అడివి శేష్ నటించిన 'గూఢచారి' మూవీతో పరిచయమై మంచి పేరే తెచ్చుకుంది. అయితే ఇందుల తనకు దక్కిన ప్రాధాన్యత కేవలం లిప్ లాక్ లలో కనిపించడమే. ఇప్పటి వరకు తను నటించిన ప్రతీ మూవీ వెబ్ సిరీస్ లలోనూ లిప్ లాక్ బికినీలకే పరిమితమైపోయి హాట్ టాపిక్ గా మారిన శోభితా ధూళిపాళ తాజాగా మరో సారి వార్తల్లో నిలిచింది. శోభితా ధూళిపాళ నటించిన లేటెస్ట్ వెబ్ సిరీస్ 'ది నైట్ మేనేజర్'. అనిల్ కపూర్ ఆదిత్య రాయ్ కపూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. బ్రిటీష్ టెలివిజన్ సీరియల్ 'ది నైట్ మేనేజర్' ఆధారంగా ఈ సీరిస్ ని హిందీలో రీమేక్ చేశారు. క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సిరీస్ కు ప్రియాంక గోష్ రుఖ్ నబీల్ సందీప్ మోదీ దర్శకత్వం వహించారు. అమ్రితా సేన్ బాలీవుడ్ వెటరన్ క్రేజీ హీరోయిన్ ప్రీతీ జింటా నిర్మించారు. ఫిబ్రవరి 17 నుంచి హిందీ తెలుగు తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది.నాలుగు ఎపిసోడ్ ల నేపథ్యంలో ఈ సిరీస్ ని నిర్మించారు. ఈ సిరీస్ లో శోభితా ధూళిపాళ తనదైన మార్కు గ్లామర్ తో మెస్మరైజ్ చేయబోతోందని ట్రైలర్ తో స్పష్టమైంది. ఇందులో అనిల్ కపూర్ గాళ్ ఫ్రెండ్ క్యారెక్టర్ లో శోభిత నటించింది. 30 ఏళ్ల శోభిత..66 ఏళ్ల అనిల్ కపూర్ మధ్య ఓ రేంజ్ రొమాంటిక్ సీన్స్ ని రూపొందించారు. ఇద్దరి మధ్య లిప్ లాక్ సీన్స్ ఓ రేంజ్ లో వున్నట్టుగా తెలుస్తోంది. ఇదే ఇప్పుడు బాలీవుడ్ లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. అనిల్ కపూర్ లో లస్ట్ లో మునిగితేలే శోభితని ఆదిత్య రాయ్ కపూర్ ప్రేమించడం మరో ట్విస్ట్..అయితే వీరిద్దరి మధ్య ఎలాంటి రొమాంటిక్ సీన్స్ లేవు కానీ అనిల్ కపూర్ తో మాత్రం శోభితకు ఓ రేంజ్ సీన్స్ వుండటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కొన్ని సీన్స్ లో లిప్ లతో రెచ్చిపోగా మరి కొన్ని చోట్ల బికినీల్లో దర్శన మిచ్చి హీట్ పుట్టించింది. త్వరలో దీనికి పార్ట్ 2 రాబోతోంది. జూన్ లో పార్ట్ 2 ని రిలీజ్ చేయబోతున్నారు. తెలుగులో అడివి శేష్ నటించిన 'మేజర్'లోనూ మెరిసిన శోభిత .. ప్రముఖ దర్శకుడు మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ 'పొన్నియిన్ సెల్వన్ 1'లోనూ నటించే అవకాశాన్ని దక్కించుకుంది. త్వరలో 'పొన్నియిన్ సెల్వన్ 2' కూడా రాబోతోంది. ఇందులోనూ శోభిత నటించడం విశేషం.






## తమిళ ఇండస్ట్రీలో సత్తా చాటుతున్న తెలుగు దర్శకులు

ఇప్పటి వరకూ మనం తమిళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన దర్శకులు తెలుగు హీరోలతో సినిమాలు చేయడమే చూశాం. కానీ.. మన దగ్గర నుంచి దర్శకులు వెళ్లి తమిళ హీరోలతో సినిమాలు చేసింది చాలా అరుదు. ఒకప్పుడు కళాతపస్వి కె. విశ్వనాథ్ లాంటి లెజెండరీ దర్శకులు కమల్ హాసన్, మమ్ముట్టి వంటి ఇతర భాష సూపర్ స్టార్లతో సినిమాలు చేశారు. కానీ, గత రెండు దశాబ్దాలలో మన దర్శకులు తమిళ ఇండస్ట్రీ వెళ్లి సినిమాలు చేసిన దాఖలాలు లేవు. అయితే, ఇప్పుడిప్పుడే ఆ పరిస్థితులు మారుతున్నాయి. నేటి జనరేషన్ దర్శకులు తమిళ్ ఇండస్ట్రీలో హిట్స్ కొడుతున్నారు. తాజాగా మరో తెలుగు దర్శకుడు తమిళనాట తన సత్తా చూపించాడు. ధనుష్ హీరోగా వెంకి అట్లూరి తెరకెక్కించిన 'వాతి'సినిమా తమిళం లో సూపర్ హిట్ దిశగా అడుగులు వేస్తోంది. ఇదే సినిమా తెలుగులో 'సార్' పేరుతో వచ్చింది. ఇక్కడ కూడా మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. మూడు రోజుల్లోనే 9 కోట్ల షేర్ వసూలు చేసి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. మరోవైపు తమిళంలో కూడా 'వాతి' సినిమాకు అదిరిపోయే ఓపెనింగ్స్ వస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా సరైన విజయం కోసం చూస్తున్న ధనుష్ కు చివరికి ఒక తెలుగు దర్శకుడు హిట్ ఇవ్వడం మనవాళ్లకు కాలర్ ఎగరేసే మూమెంట్. ఇదిలా ఉంటే సంక్రాంతికి విడుదలైన 'వారసుడు' సినిమా కూడా అద్భుతమైన విజయం సాధించింది. దీనికి దర్శకుడు వంశీ పైడిపల్లి విజయ్ హీరోగా వచ్చిన 'వారిసు' సినిమా తమిళంలో రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. తెలుగులోనూ 'వారసుడు' 15 కోట్ల షేర్ వసూలు చేసి విజయం అందుకుంది. ఈ రెండు సినిమాల విజయాలతో తెలుగు దర్శకులపై తమిళంలో క్రేజ్ పెరిగింది. దానికి తోడు టాలీవుడ్ దర్శకధీరుడు రాజమౌళి ఇప్పటికే అరవంలో తన జెండా పాతేశారు. 'బాహుబలి-2' అక్కడ సినిమాల రికార్డులను కూడా కొల్లగొట్టి రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. దాంతోపాటు 'ఆర్ఆర్ఆర్' కూడా మంచి వసూళ్లు సాధించింది. తాజాగా దర్శకుడు శేఖర్ కమ్ముల కూడా తమిళ్ ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్నారు. ధనుష్తో ఈయన సినిమా ఓకే అయింది. మొత్తానికి ఈ దూకుడు చూస్తుంటే రాబోయే రోజుల్లో తమిళ హీరోలందరూ తెలుగు దర్శకుల వెంట పడడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఇంటిబాట పట్టిన మరో ఆసీస్ ప్లేయర్.. ఈసారి ఆల్‌రౌండర్




బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ-2023లో భాగంగా టీమిండియాతో జరుగబోయే మూడో టెస్ట్ మ్యాచ్‌కు (మార్చి 1 నుంచి ప్రారంభం) ముందు ఆసీస్ ఆటగాళ్లు ఒక్కొక్కరుగా ఇంటిబాట పడుతున్నారు.అసలే 0-2 తేడాతో సిరీస్‌లో వెనుకపడిన ఆసీస్‌కు.. ఈ విషయం మరింత ఇబ్బందికరంగా మారింది. గాయాల కారణంగా ఇప్పటికే స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్, వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ సిరీస్ మొత్తం నుంచే నిష్క్రమించగా, వ్యక్తిగత కారణాల చేత కెప్టెన్ కమిన్స్ పాక్షికంగా లీవ్ తీసుకున్నాడు.తాజాగా మరో ఆటగాడు స్వదేశంలో జరిగే దేశవాలీ టోర్నీల్లో ఆడేందుకు జట్టును వీడాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ ఆల్‌రౌండర్ ఆస్టన్ అగర్.. షెఫీల్డ్ షీల్డ్ టోర్నీ, మార్ష్ కప్ ఫైనల్ ఆడేందుకు స్వదేశానికి బయల్దేరాడు. తొలి రెండు టెస్ట్‌ల్లో తుది జట్టులో ఆడే అవకాశం దక్కని అగర్‌ను ఆసీస్ యాజమాన్యమే రిలీజ్ చేసినట్లు తెలుస్తోంది. అతని స్థానంలో ప్రత్యామ్నాయ ఆటగాడిని కూడా ప్రకటించలేదు. జట్టులో స్పిన్నర్లు అధికంగా ఉండటంతో అగర్‌ను ఉద్దేశపూర్వకంగానే తప్పించినట్లు తెలుస్తోంది.నాథన్ లయోన్, టాడ్ మర్ఫీ రాణిస్తుండటంతో అగర్‌కు తుది జట్టులో అవకాశం దక్కడం కష్టమని భావించి ఆసీస్ మేనేజ్‌మెంట్ ఈ మేరకు నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు రెండో టెస్ట్‌కు ముందు వ్యక్తిగత కారణాల చేత స్వదేశానికి వెళ్లిన స్పిన్నర్ మిచెల్ స్వెప్సన్ తిరిగి జట్టులో చేరాడు. స్వెప్సన్ గైర్హాజరీలో రెండో టెస్ట్‌లో మాథ్యూ కుహ్నేమన్ ఆడాడు. అరంగేట్రం టెస్ట్‌లోనే కోహ్లి వికెట్ తీసిన కుహ్నేమన్ కూడా పర్వాలేదనిపించాడు.ఒక్కొక్కరుగా ఆటగాళ్లు వైదొలుగుతుండటంతో సిరీస్‌పై ఆశలు వదులుకున్న ఆసీస్‌కు ఓ విషయంలో మాత్రం ఊరట లభించింది. ఫిట్‌నెస్ సమస్య కారణంగా తొలి రెండు టెస్ట్‌ల్లో ఆడని పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ కెమరూన్ గ్రీన్ మూడో టెస్ట్‌కు అందుబాటులో ఉండనున్నట్లు ఆసీస్ మేనేజ్‌మెంట్ ప్రకటించింది.గాయం కారణంగా తొలి రెండు టెస్ట్‌లకు దూరంగా ఉన్న స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ సన్నద్ధతపై క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తంగా చూసుకుంటే.. గాయాలు, ఆటగాళ్ల పేలవ ఫామ్ తదితర సమస్యల కారణంగా ఆసీస్ సిరీస్‌పై ఆశలు వదులుకున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. 4 మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను క్లీన్ స్వీప్ కాకుండా కాపాడుకోవడమే ప్రస్తుతం ఆసీస్ ముందున్న లక్ష్యమని అర్థమవుతుంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**